*TELUGU ANDHRA PRADESH – (007)*

MARKING SCHEME

CLASS - X (2025-26)

## విభాగం -ఎ (SECTION- A)

**1 .ఈ క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.** **5X2 = 10M**

i) మతం కంటే విజ్ఞానం గొప్పది అని అన్నది ఎవరు?

(సి) గరికిపాటి

ii) పై పేరాలో సహస్రావధాని ఎవరు?

(బి) గరికిపాటి

iii) విష్ణు మహేశ్వరుల వంటి వారు ఎవరు?

(డి) ఎ మరియు సి

iv) పురాణాలలోని విషయాలను చక్కని పోలికలతో చెప్ప గలిగే వారు ఎవరు?

(ఎ) చాగంటి

v) వేదాలను ఇప్పటి నాగరికతకు అన్వయించి చెప్పగలిగే వారు ఎవరు?

(సి) గరికిపాటి

**(లేదా) OR**

i) శత్రువులను ఎక్కడి వరకు తరిమి వేశారు ?

ఎ) వర్జీనియా వరకు

ii) శత్రువులు తరిమి వేయబడ్డారని తెలిసి ఊరట పొందింది ఎవరు ?

సి) లింకన్

iii) మంత్రివర్గ సమావేశం ఎప్పుడు జరిగింది ?

డి) సెప్టెంబర్ 22

iv) యూనియన్కి లొంగని రాష్ట్రాలు ఏవి ?

బి దక్షిణాది రాష్ట్రాలు

v) లింకన్కు లేఖ రాసిన నీగ్రో నాయకుడు ఎవరు ?

సి) ఫ్రెడరిక్ డగ్లస్

## విభాగం- బి (SECTION - B)

2. క్రింది లేఖను రాయండి. 5M

విజయవాడ లోని అక్షర పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నవ్య వరదలు వలన కలిగే నష్టాలను గురించి వివరిస్తూ విశాఖ పట్టణం లోని సరస్వతీ బాలికల పాఠశాలలో చదువుతున్న తన మిత్రురాలు దీప్యకు రాసినట్లుగా లేఖ రాయండి.

విజయవాడ,
తేది 20/11/24.

ప్రియ మిత్రురాలు దీప్యకు,

నీ మిత్రురాలు నవ్య రాయునది. నేను ఇచ్చట క్షేమముగా ఉన్నాను. అక్కడ నీవు క్షేమంగా ఉండాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా మొన్న విజయ వాడ లో వచ్చిన వరదలు గురించి వివరించ దలచాను.

జీవరాశి విలవిలలాడే విధంగా రౌద్రరూపం ధరిస్తుంది. భద్రకాళిలా విరుచుకుపడే జీవరాశిని కబళించి వేస్తుంది. అటువంటి పరిస్థితులనే "ప్రకృతి వైపరీత్యాలు" అంటారు: అతివృష్టి, అనావృష్టి, వరదలు, ఉప్పెనలు, సునామీలు, తుఫానులు, భూకంపాలు, కార్చిచ్చులు, పిడుగుపాట్లు మొదలైనవి ప్రకృతి వైపరీత్యాలు. ఈ వైపరీత్యాలలో దేనినీ మానవుడు నివారించలేడు. వరదలు గురించి ముందుగా తెలుసుకుని వాటినుండి తప్పించుకోవటానికి ప్రయత్నించవచ్చు వరదలు వలన చాలా మందికి తినడానికి తిండి లేదు. వెళ్ళడానికి దాలి లేదు. కొన్ని ప్రాంతాల్లో అపార్ట్మెంట్ 1వ అంతస్తు వరకు నీరు రావడం జరిగింది. అందుకే మనం చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది. ప్రకృతి చేసిన బీభత్సాన్ని నేటికీ ఆ ప్రాంత ప్రజలు మరువలేకపోతున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రులు, అప్తలను, బంధువులను కోల్పోయినవారు ఎందరో నేటికీ జీవచ్ఛవాలుగా మిగిలి ఉన్నారు రాష్ట్ర రాజధానికి ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరం.

మీ అమ్మా నాన్నలకు నా నమస్కారములు తెలియజేయ గలవు.

ఉంటానిక.

ఇట్లు
నీ ప్రియ మిత్రురాలు,
నవ్య,
విజయవాడ.

చిరునామా :
దీప్య,
సరస్వతీ బాలికల పాఠశాల,
విశాఖ పట్టణం.

(లేదా) OR

తూర్పు గోదావరి జిల్లా తాడికొండ మండలం తాళ్ళ రేవుకు చెందిన రామయ్య విద్యుత్ కోతను గురించి, దాని వలన కలిగే ఇబ్బందులను గురించి విద్యుత్ శాఖ ఇంజనీర్ గార్కి వ్రాస్తున్నట్లు లేఖ రాయండి.

తాళ్ళ రేవు,
తాడికొండ,
తూర్పు గోదావరి,
తేది 20/11/24.

గౌరవనీయులైన
విద్యుత్ శాఖ ఇంజనీర్ గారికి,
విద్యుత్ శాఖా కార్యాలయం,
తూర్పు గోదావరి.
విషయం: విద్యుత్ కోత - ప్రజల ఇబ్బందుల గురించి ...
ఆర్యా! నమస్కారాలు,

విద్యుత్ సరఫరా సరిగాలేక మన రాజమండ్రిలో అన్నివర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం దాదాపు గత నవంబరు నెలనుండే కరెంటుకోతలు విధిస్తున్నారు. ఎప్పుడుపడితే అప్పుడే, సమయంతో నిమిత్తం లేకుండా ఈ కోతలు విధిస్తున్నారు. ఆదివారమయితే ఉదయం నుండి సాయంకాలందాకా విద్యుత్తే ఉండదు. విద్యార్థుల చదువుకు బాగా ఇబ్బంది కలుగుతోంది. అందులోనూ పరీక్షల సమయం. విద్యార్థుల అగచాట్లు భయంకరంగా ఉన్నాయి. ఇంజనీరింగ్, ఎం.బి.ఎ. డిగ్రీ, మెడిసిన్ విద్యార్థులు కంప్యూటర్ను ఉపయోగించుకోలేక చాలా అవస్థలు పడుతున్నారు. పసిపిల్లలకు ఫ్యానుల గాలి అందక, దోమలుకుట్టి నిద్రపట్టక గుక్కపట్టి ఏడుస్తున్నారు. చిన్నచిన్న వ్యాపారులు విద్యుత్తు కోతవల్ల వ్యాపారాలు సరిగాసాగక కష్టాలుపడుతున్నారు.

సాయంకాలం 6గంటల నుండి రాత్రి 11గంటల వరకు విద్యుత్తు కోతవల్ల ప్రజల ఇబ్బందులు చెప్పడానికి వీలులేకుండా ఉన్నాయి. గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ కుక్కలు, దొంగలు వీరవిహారం చేస్తూ ప్రజలను కష్టాలపాలు చేయడం జరుగుతోంది.

కావున తమరు నా యందు దయయుంచి నేనిచ్చే సూచనలను అమలు చేయగలరని సవినయంగా ప్రార్థిస్తున్నాను. దయచేసి సాయంకాలపూట విద్యుత్ కోత విధించవద్దు.
వీధిదీపాలు చాలా పాడైనాయి. వాటిని బాగుచేయించగలరు. దొంగతనంగా కొందరు విద్యుత్తును వాడుతున్నారు. అలాంటివారిని శిక్షించాలి.

ధన్యవాదాలు.

ఇట్లు

భవదీయుడు,

రామయ్య,

తాళ్ళ రేవు,

తాడికొండ,

తూర్పు గోదావరి.
చిరునామా :
విద్యుత్ శాఖ ఇంజనీర్ గారికి,
విద్యుత్ శాఖా కార్యాలయం,
తూర్పు గోదావరి.

**3.ఈ క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.**

**1X8=8M**

## i) ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**ఉపోద్ఘాతము** : బ్రిటీష్ తెల్లదొరల కబంధహస్తాల నుంచి భారతమాతకు విముక్తి లభించి 75 ఏళ్లు కావస్తున్నా సందర్భంగా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలని లని కేంద్ర ప్రభ కే ప్రభుత్వం నిర్ణయి యించింది. ఇందులో భాగంగా జరుగుతాం 2023 అంటే అజరామరం మహోత్సవ్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు 75 స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగుతుంది. ఆజాదీ అంటే అంటే అతిపెద్ద సంబరం. దీనిని మన ప్రధానమంత్రి ప్రారంభించారు. విషయ **విశ్లేషణ**: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ వేడుకల గురించి కేంద్రమంత్రి కిషన్రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా 'అజాది కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 75 వారాల పాటు కొనసాగుతాయని, ఈ సందర్భంగా క్విట్ ఇండియా ఉద్యమం గురించి ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. "ఆజాద్ కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సర్పంచులు ఈ కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ జాతీయగీతం పాడి రాష్ట్ర గీత్ వెబ్ సైట్లో ఉంచాలని ఆయన సూచించారు. ఆజాదీ కీ అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా ప్రతి పౌరుడు. జనగణమన పాడాలని కేంద్రం పిలుపునిస్తోంది. అంతేకాదు రాష్ట్రంలో 278 మంది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్నారు. అలాగే చెరువులను ఆధునీకరించి అమృత్ సరోవర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. త్యాగధనుల స్ఫూర్తిని చాటేలా చారిత్రక సంపద, వారసత్వ కట్టడాలను సుందరంగా తీర్చిదిద్దారు. అన్ని వర్గాలను జెండా పండుగలో

మమేకం చేయడానికి మూడు షార్ట్ ఫిల్మ్స్ రూపొందించి, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించారు.

**వేడుకల కోసం చారిత్రాత్మక ప్రాంతాలను గుర్తింపు** :::

ఈ మహోత్సవంలో భాగంగా వేడుకలను ప్రారంభించే 16 చారిత్రాత్మక ప్రాంతాలను పురావస్తు శాఖ వారు గుర్తించారు. ఢిల్లీలోని ఖిలారాయ్ పిథోరా వద్ద ప్రారంభమవుతాయి గ్వాలియర్ కోట, ఢిల్లీలోని హుమయూన్ సమాధి, ఫతేపూర్ సిక్రీ, హైదరాబాద్ లోని గోల్కొండ కోట, ఐజ్వాల్లోని భువనేశ్వరీ ఆలయం, ముంబాయ్ లోని ఉగాఖాన్ ప్యాలెస్, ఒడిసాలోని కోణార్క్ దేవాలయం, కాంగ్రా కోట, ఝాన్సీకోట, తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ పూర్వీకుల నివాసం, కర్ణాటకలోని చిత్రదుర్గ కోట, వారణాసిలోని మహల్ ఘాట్, జైపూర్ ప్యాలెస్ మొదలైనవి.

**అమృతోత్సవ వేళ ఉపగ్రహాల మాల** :

75 ఏళ్ళ స్వాతంత్ర్య అమృత మహోత్సవాల వేళ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 75 ఉపగ్రహాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఉపగ్రహాలన్నీ విద్యార్థులతోనే తయారు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిని ఈ ఏడాది ఆగష్టు 15 నుంచి 2023 మధ్యకాలం వరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించనుంది. ఈ మేరకు యూ ఆర్ రావు శాటిలైట్ సెంటర్ విశ్రాంత సంచాలకుడుమయిల్సామి అన్నాదురై మార్గదర్శకత్వంలో 'ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి ప్రాజెక్టు' చురుగ్గా సాగుతోంది.

**ముగింపు** : మనదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలనీ ప్రయత్నించి వీర మరణం పొందిన వారు, వారి ప్రయత్నాలు వింటూంటే ఉద్వేగం కలుగుతుంది. అటువంటి మహత్తర ఘట్టాలను మరలా నేటి ప్రజలకు తెలియచేసి, ప్రజలందరిలో దేశభక్తిని కలిగించే ఇటువంటి కార్యక్రమాలు దేశ ఐక్యతకు చిహ్నాలు..

ii) **హరిత విప్లవం**

**ఉపోద్ఘాతం**: భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు గా ఎత్తున ఆకలి వులకు అసోం దేశాలలో 30-50 లక్ష భావన ప్రజలకు ఆహారం అందేలా చూడికి ప్రభుత్వాలు వివిధ సిధానాలం 'హరిత విప్లవం!

గత కొద్ది దశాబ్దాలుగా సాగుకింద ఉన్న భూమి అంచుమీంచు స్థిరంగా ఉండి కు పెంచటానికి అవసరమైన ఉత్పరకాలను సక్రమంగా వినియోగించుకోవాలి సాగునీటి పెంచటం హరిత విప్లవంలో భాగంగా సరధాన పంట రకాలను స్థానికి పరిస్థితులకు అనుగుణంగా విత్తటం నిల్వచేయటం, పంటమార్పిడి వంటి పద్ధతుల ద్వారా దిగుబడులు పెంచేదాన్ని ప్రోత్సహించారు. హరిత విప్లవం ఫలితంగా మన దేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిందిదేశీ దిగుమతులు తగ్గడమేకాక, ఎగుమతులు పెరిగాయి. ఎలాంటి కరువు పరిస్థితులనైనా తట్టుకునేలా ఆహార పదార్థాలను నిల్వచేసుకో

**ప్రతికూల ఫలితాలు**:

రసాయనిక ఎరువులు, పురుగుమందులను అశాస్త్రీయంగా, విచక్షణారహితంగా వాడటం వల్ల దిగుబడులు అయితే పెరిగాయికానీ ఇది సుస్థిర పద్ధతి కాదని కొంతమంది శాస్త్రజ్ఞులు,

వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న అనుభవజ్ఞులు భావిస్తున్నారు. ఈ పద్ధతులవల్ల నేల క్షీణతకు గురయ్యింది, భూగర్భజల వనరులు అంతరించిపోతున్నాయి.

**<u>ఉపసంహారం</u>**:

నేటితరాలే కాక, భావితరాలుకూడా హరిత విప్లవ ఫలితాలను అనుభవించాలి. విచక్షణారహితంగా రసాయన ఎరువులను, క్రిమిసంహారక మందులను ఉపయోగించడం తగ్గాలి. నేలసారం నిలబడేటట్లుగా సేంద్రియ ఎరువుల వాడకం పెరగాలి. ఏ పంటకు ఏ ఎరువులు ఏ మోతాదులో ఉపయోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు బోధించాలి. మోటు పద్ధతులు కాకుండా, వ్యవసాయంలో ఆర్థికంగా గిట్టుబాటు అయ్యేలా, క్రొత్త పోకడలను, మెళకువలను తెలుసుకోవడంలో రైతులకు శిక్షణ ఇవ్వాలి.

డా॥ స్వామినాథన్ కమిషన్ సూచించిన సూచనలను ప్రభుత్వాలు తు.చ. తప్పకుండా పాటించి వ్యవసాయాభివృద్ధికి రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కూడా హరిత విప్లవం' తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడాలి.

iii) **జాతీయ సమైక్యత**

**<u>ఉపోద్ఘాతం</u>** : ఒక దేశంలోని ప్రజా సమూహాన్ని జాతి అని అంటారు. ఆ జాతి యందలి ప్రజలందరు కలసి మెలసి ఒక్కటిగా ఉండటాన్ని 'జాతీయ సమైక్యత' అని అంటారు. జాతి అనేది పుట్టుక, మతం, కులం, భాషను బట్టి నిర్ణయించడం జరగదు. ఒక ప్రభుత్వం పరిపాలనలో స్పష్టమైన సరిహద్దుల నడుమ జీవించే ప్రజాసమూహాన్ని ఒక జాతిగా లెక్కించవచ్చు. ఈ సమూహంలో విభిన్న మతాలు, కులాలు, భాషలు గల వారు కలిసి ఉండవచ్చును. ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడాన్ని 'జాతీయ సమైక్యత' అంటారు. మనది సువిశాలమైన భారతదేశం. విభిన్న మతాలకు, కులాలకు, భాషలకు నిలయం. భిన్న ప్రాంతాలలో విభిన్న ఆచార సంప్రదాయాలు, నాగరికతా సంస్కృతులు విరాజిల్లుతున్నాయి. అయినా కన్యాకుమారి నుండి కాశ్మీరం వరకు గల ప్రజా సమూహం భారత జాతిగా పరిగణింపబడుతున్నది.

ఐకమత్యమే మహాబలం, జాతి మొత్తం ఒక్క త్రాటిపై ఉంటే అద్భుతాలు సాధించవచ్చు. కలసి ఉంటే కలదు సుఖం, కాని దురదృష్టవశాత్తు మన ప్రాచీన భారతదేశంలో అనైక్యత అధికంగా ఉండేది. అందువల్లనే పరదేశీయులు మనదేశాన్ని ఆక్రమించుకొని చాలా కాలం పాలకులై పెత్తనం చెలాయించారు.

భారతదేశంలోని పాలకులు పరస్పరం కలహించుకొని, విదేశీయుల ప్రవేశానికి, వారి ఆధిపత్యానికికారకులయ్యారు. ఆనాడు మహమ్మదీయ రాజులు మొదలుకొని ఫ్రెంచి, డచ్చి, పోర్చుగీసు, ఆంగ్లేయుల వరకు మనదేశాన్ని నిరాటంకంగా పరిపాలించడానికి కారణం జాతీయ సమైక్యత లోపించి ఉండటమే. ఈ విషయం గ్రహించిన మన జాతిపిత మహాత్మాగాంధీ భారతజాతిని ఒక త్రాటిపై నడిపించి జాతీయ సమైక్యతకు కృషి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ నెహ్రూ, పటేల్ మొదలగు జాతీయ నాయకులు ఈ కృషిని కొనసాగించారు. భారత జాతిని ఒక గొడుగు క్రిందకి తెచ్చి జాతీయ సమైక్యతకు దోహదం చేశారు. ఈనాటి పరిస్థితులు గమనిస్తే

వారి కృషి సంపూర్ణంగా నెరవేరలేదని చెప్పవచ్చు. సుమారు నూట ఇరవై ఒక్క కోట్ల జనాభాతో, ఇరవై తొమ్మిది రాష్ట్రాలతో కూడిన భారతదేశంలో జాతీయ సమైక్యత కొరవడింది. కాశ్మీరులో ఉగ్రవాదులు, కొందరు వేర్పాటు వాదులు, మతోన్మాదులై రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు. అస్సాంలో ఉల్ఫా తీవ్రవాదులు. పశ్చిమ బెంగాల్లో గూర్ఖాలాండ్ ఉద్యమకారులు దేశంలో కల్లోలం సృష్టిస్తున్నారు. పవిత్రమైన వేద భూమిగా ప్రఖ్యాతి గాంచిన మన భారత భూమి, ప్రస్తుతం స్వార్థపరుల అరాచకాలతో వేర్పాటు ఉద్యమాలకు, కులమత ద్వేషాలకు ఆలవాలమై పోయింది. శాంతిభద్రతలు కరువైపోయాయి. జాతి సమైక్యతకు చిచ్చుపెడుతున్నారు.

**ముగింపు** : మన భారత ప్రభుత్వం ఈ విషయం గమనించి జాగ్రత్త వహించాలి. ప్రజల్లో ప్రాంతీయ, కుల, మత, భాషా విద్వేషాలను రూపుమాపడానికి కృషిచేయాలి. మనుషులంతా ఒక్కటే అనే భావాన్ని ప్రజల హృదయాల్లో హత్తుకొనేటట్లు విస్తృత ప్రచారం చేయాలి. విద్యాలయాల్లో, ఉద్యోగాలకై చేసే దరఖాస్తుల్లో కుల మత ప్రసక్తి లేకుండా చేయాలి. అప్పుడే మనం జాతీయ సమైక్యతను సాధించగలం. దేశాన్ని ప్రగతి మార్గంలో నడిపించగల నాయకులు కావాలి. 'భాషలు వేరైనా భావం ఒక్కటే' అని భారతీయులందరూ భావించాలి. మన రాజకీయ నాయకులు కూడా స్వార్థ ప్రయోజనాలు వదిలిపెట్టాలి. కొంతమంది స్వార్థపరులైన నాయకులు భాషాద్వేషాలు, మతకలహాలు, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నారు. ఇటువంటి సంఘటనలు జాతీయ సమైక్యతకు గొడ్డలిపెట్టు. అటువంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి. దేశరక్షణకు, గౌరవ ప్రతిష్ఠలకు జాతీయ సమైక్యతే పునాది అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

iv) **విద్యార్థులు - రాజకీయాలు**

**ఉపోద్ఘాతం**: విద్య అంటే జ్ఞానం. విద్యను అర్థించే బాలబాలికలు, యువతీ యువకులు, విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలల్లోనూ, ఉన్నత పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాలలోనూ విద్యాభ్యాసం చేసేవాళ్లను విద్యార్థులు అంటారు. నిర్దిష్టమైన నైరవిదార్థుల మధ్య సార్వభౌమాధికారం చెలాయించే ప్రభుత్వం గల దేశాన్ని రాజ్యం అంటారు. రాజ్య పరిపాలనా సంబంధమైన సవహారాల్ని రాజకీయాలంటారు. విద్యాభ్యాసం చేసే విద్యార్థులకూ, రాజ్య పరిపాలనా సంబంధమైన రాజకీయాలకూ ఎంతవరకూ సుబంధం ఉందో చర్చించవలసి ఉంది. గడచిన ఏలై ఏళ్లనుండి ప్రపంచంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, ప్రజాస్వామ్యానికి అనుకూలంగాను, దాస్యానికి పుస్తి చెప్పి స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి ఎన్నో దేశాల్లో మహోద్యమాలు సాగాయి. వాటిలో దేశభక్తులెందరో పాల్గొన్నారు. త్యాగాలు చేశారు. వారితోబాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు కూడా చదువు మాని ఉద్యమాల్లో పాల్గొన్నారు. దేశసేవలో పాల్గొన్నారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక సమస్యలు ఎదురైతే నాయకులతో పాటుగా ద్వితీయ శ్రేణి నాయకులుగా విద్యార్థులు కూడా పాల్గొనడం ఆరంభమైంది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన నాయకులలో స్వార్థం, వ్యక్తి ప్రాబల్యం, అధికార పిపాస క్రమంగా పెరగడంతో దేశసేవ వెనుకబడింది. రకరకాల రాజకీయపక్షాలు అవతరించాయి. వారికి అంగబలం అవసరమైంది. విద్యార్థులు,

యువకులు సహజంగా ఉత్సాహవంతులు కాబట్టి భిన్న సిద్ధాంతాలవైపు ఆకర్షింపబడ్డారు. అడూ రాజకీయ పక్షాలవారికి విధేయులై విద్యాలయాల్లో వేరువేరు పేర్లతో విద్యార్థి సంఘాల్ని స్థాపించి నడవడం మొదలైంది. వివిధ రాజకీయ పార్టీలవారు విద్యార్థుల్ని, విద్యార్థి సంఘాల్ని తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి పోటీ పడసాగారు. దానితో విద్యార్థులలో నాయకులు కావాలనే ఉబలాటం, పేరుకోసం ప్రాకులాట పెరిగాయి. చదువుమీద ఆసక్తి తగ్గింది. వీటి ఫలితంగా విద్యాలయాలలో రాజకీయాల ప్రభావం హెచ్చింది. సమ్మెలు, సంఘర్షణలు, హత్యలు మొదలైనవి సర్వసాధారణ విషయాలై విద్యాలయాలు మూతపడటం జరుగుతున్నది. ఏలేటా విద్యాలయాలలో విద్యార్థి సంఘాలకు జరిగే ఎన్నికలకు ప్రాముఖ్యం హెచ్చింది. అనేక రాజకీయ పక్షాలు తెరమరుగునదాగి విద్యార్థుల్ని రెచ్చగొట్టడం, విధానసభ, లోకసభ ఎన్నికలలో లాగే ప్రచారాన్ని సాగించడం, లక్షలకొద్ది రూపాయలు ఖర్చుచేయడం, దారుణమారణకాండకు పాల్పడటం వల్ల విద్యాలయాలు యుద్ధ రంగాలుగా మారాయి. పోలీసులు ప్రవేశించి లాఠీచార్జ్ చేయడం, కాల్పులు జరపడం వల్ల ఉద్రిక్తతలు చాలా తీవ్రంగా మారడం వల్ల విద్యారంగం అశాంతి నిలయంగా మారిపోయింది. దీనికి అన్ని రాజకీయ పక్షాలూ బాధ్యత వహించవలసిందే. విద్యార్థులకూ, రాజకీయవాదులకూ ఏర్పడిన పరస్పరావగాహన వల్ల ఈనాడు విజ్ఞానాన్ని బోధించవలసిన విద్యార్థుల్ని ఉత్తమ భావిపౌరులుగా తీర్చిదిద్దవలసిన విద్యాలయాలు రాజకీయ విషసర్పాల కాటుతిని విషపూరితాలయ్యాయి. సమ్మెల్ని, నిరసన ప్రదర్శనల్ని, రౌడీల గూండాయిజాన్ని ఉపాధ్యాయులు ఎదుర్కోవలసి వస్తోంది. తరగతులు సరిగా జరగనందున పరీక్షలు వాయిదాపడటం, ఫలితాలు ఆలస్యంగావడం, విద్యాప్రమాణాలు క్షీణించడం, అమాయకులైన లక్షలాది విద్యార్థులు నష్టపడడం జరుగుతున్నది. విద్యార్థులలో విద్యార్థులకు ఘర్షణలు, విద్యాధికారుల మీద దాడిచేయడం, హత్యగావించడం కూడా సంభవిస్తున్నాయి. దీనికంతటికి క్షుద్ర స్వార్థపర వంచక రాజకీయవాదులే బాధ్యులు వికసించి, పరిమళించవలసిన విద్యార్థి జీవితాలు రాజకీయాల మండుటెండలకు ఎండిపోరాదు. విద్యాభ్యాసం మీద ఆసక్తిలేని, అశాంతి కారకులైన వారిని విద్యాలయాల నుండి ఏరిపారేయాలి. **<u>ముగింపు</u>**: ప్రభుత్వం ఏటేటా విద్యార్థుల కోసం వ్యయం జిల్లోలు చేస్తున్న కొన్ని వందల కోట్ల రూపాయలు వ్యర్థం కారాదు. అవి సత్ఫలితాల్ని ఇవ్వాలంటే విద్యాసంస్థల్లో రాజకీయావగాహన పెంచుకొని విద్యావ్యాసంగం చక్కగా సాగించేటట్లు చూడాలి. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కలేదు గదా ? కొప్పుంటేనే పూలు పెట్టుకోవడం. ఏ మహాకార్యం చేయడానికైనా ముందు చదువుకావాలి. విద్యార్థులు ముందు చదువులో నెగ్గి తరువాత రచ్చలో గెలవాలి

**<u>విభాగం– సి ( SECTION –C)</u>**

**<u>4. సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి వ్రాయండి</u>**

**<u>4X1=4M</u>**

i)'సంపన్నురాలు ' అనే పదం ఈ క్రింది సూత్రానికి చెందినది?

(బి) కర్మ ధారయమునందు తత్సమాలకు ఆలు శబ్దం పరమైనపుడు అత్వానికి ఉత్వమూ, రుగాగమంబగు"
ii)"అతడు చక్రపాణి "అనే పదంలో సాంస్కృతిక పదం ఏది ?
(బి) చక్రపాణి
iii) పుంప్వాదేశ సంధికి ఉదాహరణను గుర్తించండి ?
(ఎ) విరసపు వచనము
iv) ఆ, ఈ, ఏ లను ఏమంటారు ?
(డి) త్రికాలు
v) ద్విరుక్త టకార సంధికి ఉదాహరణను గుర్తించండి?
(సి) కట్టనుగు

**5. ఛందస్సుకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి రాయండి**

**4X1=4M**

" ***నిరయంబైన*** **నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన దు** "
i) పై పద్య పాదంలోని మూడక్షరాల గణాలు ఏవి ?
(సి) స భ ర న మ య
ii) పై పద్య పాదంలో ఎన్ని అక్షరాలు కలవు?
(బి) 20
iii) పై పద్య పాదంలో యతి స్థానం ఎన్నవ అక్షరం?
(డి) 14
iv)మొదటి గురువు గల గణము ఏమిటి ?
(సి ) భ గణం
v) వృత్త పద్యాలలో చివరి అక్షరం ఏమై ఉండాలి?
(బి) గురువు

**6. ఈ క్రింది వాటిని చదివి రెండు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి**.

**2X1=2M**

i) సమాసంలో మొదటి పదం సంఖ్యా వాచక మైతే అది ఏ సమాసం ?
(ఎ) ద్విగు సమాసం
ii) 'జయశ్రీ ' అనే పదం ఏ సమాసానికి ఉదాహరణ?
(డి) రూపక సమాసం

iii) రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు – ఏ సమాసానికి చెందినది?
(సి) బహు పద ద్వంద్వ సమాసం

**7. ఈ క్రింది వాటిని చదివి రెండు ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించండి.**

**2X1=2M**

i)"మా బావిలో పాతాళ లోకం కనిపిస్తుంది" దీనిలోని అలంకారాన్ని గుర్తించండి?
(బి) అతిశయోక్తి అలంకారం

ii) "రేవంత్ చొక్కా మల్లె పూవులా ఉంది"ఇది ఏ అలంకారమునకు చెందినది?
(బి) లుప్తోపమాలంకారం
iii) " హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా! "దీని లక్షణాన్ని గుర్తించండి?
(బి) విశేషాన్ని సామాన్యం చేత సమర్ధించడం

**8. ఈ క్రింది జాతీయాలలో నాలుగింటికి సరైన అర్థాన్ని గుర్తించండి**

**4 X 1 = 4M**

i)తేనె పూసిన కత్తి
(డి) తియ్యగా మాట్లాడటం
ii) గొడ్డలి పెట్టు
(బి) ప్రమాదంగా ఉండడం

iii) కాలికి బుద్ధి చెప్పు
(సి) పారిపోవుట
iv) భగీరథ ప్రయత్నం –
(బి) శ్రమకు తగ్గ ఫలితం
v) వీనుల విందు
(సి) చెవులకు ఆనందం కలిగించడం

**9.ఈ క్రింది సామెతలలో రెండింటికి సరైన అర్థం గుర్తించండి 2 X 1 = 2M**

i)గాడిద పుండుకు బూడిద మందు
(బి) సమస్యకు తగిన పరిష్కారం ఆలోచించడం
ii) అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినట్లు
(ఎ) విషయాన్ని విడమరిచి చెప్పడం
iii)పెనం మీద నుండి పొయ్యి మీద పడటం
(బి) ఆపదలో కష్టాలు వెంటాడడం

**10. ఈ క్రింది పదాలలో రెండింటికి సరియైన పర్యాయపదాలను ఎన్నుకొని గుర్తించండి.**

**2x1=2M**

i) గురువు=
సి) ఉపాధ్యాయుడు, ఒజ్జ
ii) కాపురుషుడు=
ఎ) చెడ్డవాడు, దుష్టుడు
iii) నింగి =
(సి) ఆకాశం, గగనం

**విభాగం - డి** (**SECTION -D**)

**11. ఈ క్రింది వానిలో ఒక దానికి సంక్షిప్తంగా సమాధానం వ్రాయండి** **1X2=2M**

**i) ఉపన్యాసం ఎప్పుడు రసాభాస అవుతుంది ?**

జ. - తన కంటె ముందు మాట్లాడిన వారి ఉపన్యాసంలోని కొన్ని అభిప్రాయాలను ఖండించవలసి వచ్చినపుడు జాగ్రత్తగా ఖండించాలి. అది కూడా తప్పదనుకుంటేనే. అంతేకానీ ఆ వక్త మీద ఈ వక్తకు ఏదో అక్కసు ఉందనీ, ఇది ఇలా వెళ్ళగక్కుతున్నాడనీ శ్రోతలు భావించేలా చెయ్యకూడదు. ఎందుకంటే ముందు మాట్లాడిన వక్త అభిమానులు శ్రోతలలో ఉంటే వారు రెచ్చిపోతారు. దాని వలన ఆ సభ రసాభాస కావచ్చు.

**ii) గిరీశం ఎలాంటి వాడు?**

జ. గిరీశం కన్యాశుల్కం నాటకంలో గురజాడ అప్పారావు సృష్టించిన కాల్పనిక పాత్ర. కన్యాశుల్కం నాటకంలో గిరీశం పాత్ర ప్రధానపాత్రే అయినా నాయకపాత్ర కాదు. గిరీశం వ్యక్తిత్వం చాలా సంక్లిష్టంగా ఉంటుంది. అసలు స్వభావాన్ని లోపల్లోపలే దాచుకుంటూ పైకి ఉదాత్తమైన వ్యక్తిగా, ఆదర్శ పురుషుడిగా, సంఘసంస్కర్తగా తనని తాను చూపించుకుంటూ ఉంటాడు. తన మాటతీరుతో ఎంతటి గొప్ప వారినైనా బురిడీ కొట్టించేస్తాడు. అతని మాటల్లో దొర్లే ఇంగ్లీషు పదాలు, సమయం దొరికినప్పుడల్లా చెప్పే సె పొయెమ్స్..... మనల్ని డంగయిపోయేలా చేస్తాయి. తాను చెప్పింది అబద్ధమైనా సరే...... ఏదో ఒక పుస్తకం పేరు చెప్పి తాను చెప్పింది ఒప్పని నిరూపించుకునే ప్రయత్నం చేస్తాడు. అందరికీ మంచి లక్షణాల గురించి చెబుతూ ఆచరణలోకి వచ్చే సరికి మాత్రం తనకు ఉపయోగపడేవి మాత్రమే చేసుకునే తైపు గిరీశం. స్వకార్యం నెరవేర్చుకోవడానికి ఏమైనా చేస్తాడు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే గిరీశం పాత్రను అంత అద్భుతంగా గురజాడ తీర్చిదిద్దారు.

**12. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానం రాయండి**
**1X4=4M**

**i) బతుకు గంప పాఠం ఆధారంగా ఎల్లమ్మ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి?**

జ. ఎల్లమ్మ వ్యక్తిత్వం చాలా గొప్పది. తన కుటుంబ బ్రతుకుల కొరకు గంపను నెత్తిన పెట్టుకొని పండ్ల వ్యాపారం చేస్తూ, జీవనం సాగిస్తున్న స్వశక్తిపరురాలు. తన కుటుంబాన్ని పోషించడం తన బాధ్యతగా గుర్తించిన నిస్స్వార్థపరురాలు. భర్తకు ఆపద వస్తే అదుకున్న అర్ధాంగి. ఏటి వరదలో ఎవరో బిడ్డ కొట్టుకు వస్తే కాపాడి చేయూత నిచ్చి పోషించిన దయార్ద్ర హృదయురాలు, రచయితకు తన కష్టసుఖాలను చెప్పి గుండె బరువును దించుకునేది. రచయితతో పరిచయం ఏర్పడ్డాక వారి కుటుంబ సభ్యురాలైంది. అంత మంచి మనసున్న అనురాగమూర్తి.

. ఎల్లమ్మ గంప నెత్తిన పెట్టుకుని పండ్ల వ్యాపారం చేస్తూండేది. ఆ విధంగా తరచూ రచయిత్రి ఇంటికి వెళ్తూ ఉండేది. తనకు అవసరం ఉన్నా లేకున్నా రచయిత్రి పండ్లు కొనేది. రచయిత్రి ఇంట్లో అప్పుడప్పుడు ఎల్లమ్మ పనులు చేస్తూండేది. రచయిత్రి ఇంట్లో ఎల్లమ్మ భోజనం చేస్తూండేది. తనకు వచ్చిన కష్ట సుఖాలను ఎల్లమ్మ రచయిత్రితో చెప్పుకునేది. క్రమంగా రచయిత్రి కుటుంబసభ్యురాలైంది. రచయిత్రి అభిమానాన్ని, ఆప్యాయతను పొందింది ఎల్లమ్మ. నిస్స్వార్థ పరురాలైన ఎల్లమ్మకు, రచయిత్రికి విడదీయరాని బంధం కల్గింది.

**ii) మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నీవు ఎలా తోడ్పడతావు?**

జ. మా పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నేను చేదోడు వాదోడుగా ఉంటాను. వాళ్లు రేంప్ నుండి ఎక్కేటపుడు సహాయం చేస్తాను. స్నేహంగా ఉంటాను. వాళ్లు రాయడానికి ఇబ్బంది పడుతుంటే నేనే వాళ్ల నోట్సులు రాస్తాను. వాళ్లకేదైనా అర్థం కానివి ఉంటే నేను అర్థమయ్యేలా చెబుతాను.

నేను తెచ్చుకొన్న టిఫిన్ వాళ్లకీ పెడతాను. వ్యాయామం పీరియడ్లో నేను వాళ్లతోనే చుక్కలాట, రాముడు సీత వంటి ఆటలు ఆడతాను. రోజూ చాలా కథలు చెప్పుకొంటాం. జోక్స్ వేసుకొని నవ్వుకొంటాం. కథల పుస్తకాలు చదువుకొంటాం. నేనే కాదు మా పాఠశాలలో పిల్లలందరం అలాగే ఉంటాం. మా ఆటలతో, పాటలతో, కథలతో వాళ్లని ఉత్తేజపరుస్తాం. ఆనందపరుస్తాం. వాళ్ల లోపాలని వాళ్లెప్పుడో మరచిపోయారు. అందరం సమానమే అనే భావనే మా అందరిదీ. ఈ విధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు తోడ్పడతాను.

**13. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**
**2X3=6M**

**i) తాంబోలం యిచ్చేశాను, యిహ తన్నుకు చావండి.**

**కవి పరిచయం** : ఈ వాక్యం గురజాడ అప్పారావు గారిచే రాయబడిన "కన్యాశుల్కం" అనే పాఠం లోనిది. దీనిని కన్యా శుల్కం నాటకం లోని ద్వితీయాంకం మొదటిభాగం నుండి గ్రహించబడినది.
**సందర్భం** : అగ్ని హోత్రావధాన్లు తన బావమరిది కరటకశాస్త్రితో పలికిన సందర్భంలోనిది.
**భావం :** పెళ్ళికి తాంబూలాలు ఇచ్చేశాను. ఏ గొడవలు వచ్చినా సంబంధం లేదు. తన్నుకొంటారో, లేదా మాట్లాడుకుంటారో మీ ఇష్టం అని భావం.
**ii) అదే నా తొలి బహుమతి కావడం నాకో కొత్త అనుభవం** .
**పరిచయం :** ఈ వాక్యం శీలా వీర్రాజు గారిచే రాయబడిన చేజారిన బాల్యం అను పాఠంలోనిది. దీనిని శీలా వీర్రాజు వ్యాస సంపుటి ' కలానికి ఇటూ అటూ ' నుండి గ్రహించ బడింది.
**సందర్భం :** వీర్రాజు చిత్ర కారుడు కావడానికి బాల్యంలో ఏ విధంగా పునాదులు పడ్డాయో రచయిత తెలియ జేసిన సందర్భం లోనిది.
**భావం :** తూర్పు గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగిన ఆర్ట్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన చిత్రానికి మొదటి బహుమతి రావడం, డాక్టర్ గరికపాటి రాజారావు గారి చేతుల మీదుగా అందుకోవడం నాకు కొత్త అనుభవం గా ఉన్నది అని వీర్రాజు గారు అని అనుకున్నారు అని భావం
**iii) జానెడు తాడు, యాభై రూపాయల చీరతో నా పెళ్లి అయి పోయింది** .
**పరిచయము :** ఈ వాక్యము మూలింటి చంద్రకళ రచించిన ఆమె కథల నుండి స్వీకరించబడిన 'ఐతుకు గంప అనుపాఠంలోనిది.
**సందర్భము** : తన చుట్టూ ఉన్న వారిని గురించి మాట్లాడుతూ, తన పెళ్ళికి అయిన ఖర్చును గురించి రచయిత్రికి చెప్పిన సందర్భము.లోనిది
**భావము :** ఎల్లమ్మ తన పెళ్లి జానెడు తాడు, 50 రూపాయిల చీర ఖర్చుతో జరిగిందని రచయిత్రి కి తెలిపెనని భావం.

**iv) చదువుతో పాటు తన కిష్టమైన బొమ్మలను గీయడంలో సాధించింది.**

**పరిచయం :** ఈ వాక్యం డాక్టర్ వి చంద్ర శేఖర రావు గారిచే రాయబడిన జీవని అనే పాఠం లోనిది
**సందర్భం**: జీవని వయస్సు పెరిగే కొద్దీ మాట్లాడే విధానం ఏవిధముగా ఉంటుందో తెలియ జేయు సందర్భం లోనిది.
**భావం** : జీవని విద్యతో పాటు బొమ్మలను గీయడంలో అభివృద్ధిని సాధించిదని భావం

**14. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** **1 X 7= 7M**

i) తెలివి యొకింత లేనియెడఁ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్
దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దొల్లియిప్ప డు
జ్జ్వలమతు లైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాఁడనై మెలఁగితిం గతమయ్యె నితాంత గర్వమున్

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| తొల్లి | = | మొదట్లో |
| తెలివి | = | జ్ఞానం |
| ఒక + ఇంత | = | కొద్దిగా కూడా |
| లేని + ఎడ | = | లేనప్పుడు |
| దృప్తుడను + ఐ | = | గర్వం కలవాడినై |
| కరిభంగి | = | ఏనుగులా |
| సర్వమున్ | = | అంతా |
| తెలిసితిని + అంచు | = | తెలుసుకొన్నానంటూ |
| గర్వితమతిన్ | = | గర్వపు బుద్ధితో |
| విహరించితిన్ | = | సంచరించాను |
| ఇప్పుడు | = | నేడు |
| ఉజ్జ్వలమతులు+ఐన | = | ప్రకాశించే జ్ఞానం గల |
| పండితుల సన్నిధిని | = | విద్వాంసుల దగ్గర |
| ఇంచుక | = | కొద్దిగా |
| బోధశాలిని + ఐ | = | తెలుసుకొన్న వాడినై |
| తెలియునివాడను + ఐ | = | ఏమీ తెలియదని తెలుసుకొన్నవాడనై |
| మెలఁగితిన్ | = | ప్రవర్తించాను |
| నితాంత | = | అధికమైన |
| గర్వమున్ | = | గర్వం కూడా |
| గతము + అయ్యె | = | గడచిపోయినది అయ్యింది. |

**భావం:** అస్సలు తెలివి లేనపుడు గర్వం కలవాడనై అన్నీ తెలుసునని ఏనుగులా గర్వంతో ప్రవర్తించాను. నేడు మహాపండితుల దగ్గర కొద్దిగా తెలుసుకొని, ఏమీ తెలియని వాడనై ప్రవర్తించాను. అధిక గర్వం కూడా గడిచిపోయిన దయ్యింది.

ii) ఎఱుఁగ నగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూఁడు. పా
ళ్లెఱుఁగక మోచినట్టిపని కిష్టసుహృత్తతి దెల్పఁనొక్క పా

తెఱుఁగ నగు న్న యాధ్యమతి నిట్లు నిరాగ్రహుఁడైనఁ జేయు నె
త్తఱి విపదుగ్రదండ పరతంత్రుఁడు గాక చిరంబు రాజ్యమున్

**ప్రతిపదార్థం:**

అవని + ఈశుడు = రాజు
నయాధ్యమతిన్ = నీతియుక్తమైన బుద్ధితో
నాలుగు పాళ్ళన్ మూడుపాళ్ళు = తెలుసుకోవలసిన విషయాలలో ముప్పాతిక పాలు
స్వశక్తిన్ = తన సొంత ప్రజ్ఞ చేత
ఎరుఁగనగున్ = తెలుసుకోవాలి.
ఎరుంగక మోచినట్టి పనికిన్ = విషయం తెలియక సంభవించిన పనిని గూర్చిన
ఒక్కపాలు = (మిగిలిన) నాలుగవ భాగాన్ని
ఇష్ట సుహృత్ తక తెల్పన్ = ఆప్త మిత్ర బృందము తెలుపగా
ఎరుఁగనగున్ = తెలుసుకోవాలి
ఇట్లు = ఈ విధంగా తెలుసు కుంటూ
ఏ + తఱిన్ = ఏ సమయములోనైనా
నిర్ + ఆగ్రహుడు + ఐనన్ = కోపము లేనివాడై (రాజు)
విపత్ + ఉగ్రదండ = తనకు కల్గిన ఆపదకు అపరాధుల విషయమున భయంకరమైన దండన చేయుటకు
పరతంత్రుఁడు గాక = ఆధీనుడు గాక (దండన చేయక)
చిరంబు = చిరకాలము (చాలాకాలం)
రాజ్యమున్+చేయును = సుఖముగా రాజ్యమును ఏలును.

**భావం :** రాజు ఎప్పుడూ నీతి మార్గాన్ని వదలకూడదు. తెలుసుకోవలసిన విషయాల్లో ముప్పాతిక భాగం తానే స్వయంగా స్వశక్తితో తెలుసుకోవాలి. మిగిలిన పావు భాగాన్ని ఆప్తమిత్రుల ద్వారా తెలుసుకోవాలి. అప్పుడతడు నీతిపరుడవుతాడు, తన ఇష్టానుసారం అంతా జరగాలన్న అహాన్ని విడిచి పెడతాడు. తనకు ఆపదలు కలిగినప్పుడు పారిపోడు. సేవకులను తీవ్రంగా శిక్షించడు. అటువంటి పాలకుడు సుఖంగా రాజ్యమేలుతాడు.

<u>**15. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి**</u>. <u>**1X4=4M**</u>

**i) ప్రత్యక్షదైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి?**

<u>**జ**</u> ఈ సృష్టిలో మన తల్లిదండ్రులే మనకు ప్రత్యక్షదైవాలు. తల్లిదండ్రులు సేవకు మించిన ధర్మం లేదని భారతం చెప్తోంది. దర్మవ్యాధుడు తన తల్లిదం పలశం నిత్యృతమైంది. ఇతడు వారి మాట, ఆచరణల చేత తల్లిదండ్రులను ప్రేమిస్తున్నాడు.

ఇతని ప్రవర్తన వల్ల వారి వంశం పవిత్రమైంది. ఇతడు పాటించే ధర్మమే ఇతన్ని రక్షిస్తోంది. ఇలా తల్లిదండ్రులు సేవించడం వల్ల వేదాధ్యయనం, యజ్ఞాలు, వ్రతాలు చేసిన ఫలితం వస్తుందని ధర్మవ్యాధుడు కౌశిక మహర్షితో చెప్పాడు. మరియు ధర్మవ్యాధుడు కౌశిక మహర్షితో ప్రజల చేత గౌరవింపబడేవాడా! వీరు నా తల్లిదండ్రులు. వీరికి సేవ చేయడం వల్ల మాత్రమే నాకు గొప్ప జ్ఞానం లభించింది. సాధారణంగా లోకంలో అందరూ కోరికతో దేవతల్ని పూజిస్తారు. నా తల్లిదండ్రులే నా పాలిటి దేవతలు, వేఱు దేవతల గురించి నాకు తెలియదు. వీరికి రుచికరమైన పండ్లు, పూలు గంధం, అందమైన నగలు, వస్త్రాలు, ఇష్టమైన ఆహారపదార్థాలను అందిస్తాను. నా ఆలుబిడ్డలతో కలిసి సేవ చేస్తుంటాను. ఈ భూమిపై పుణ్యాన్ని కోరే గృహస్థుడు - తల్లి, తండ్రి, గురువు, అగ్ని, ఆత్మ అనే అయిదుగురిని పూజించి, సంతోషపరచాలి. అలాంటి గృహస్థుడే ధర్మాత్ముడు అని చెప్పాడు. ఆ తర్వాత కౌశిక మహర్షి చేసిన దోషాన్ని చెప్పాడు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వాడు వ్యర్థుడు అని చెప్పి కౌశిక మహర్షిని జాగృతపఱచి కనువిప్పు కల్గించాడు. అందుచేత తల్లిదండ్రులు మనకు ప్రత్యక్షదైవాలు.

**ii) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి?**

**<u>జ</u>.** పర్వత సానువుల్లోని అద్దాల వంటి నిర్మలమైన సరస్సులలో విచ్చుకుంటున్న తామరలు తుమ్మెదలకు సంతోషాలను పంచుతున్నాయి. వసంతకాలంలో ఆశగా తిరుగుతున్న కోకిలలకు మామిడిచెట్లు లేత మావిచిగురులను అందిస్తున్నాయి. ఇవి ఒకరికొకరు సహకరించుకోవడమే మన సంస్కృతి అనే గొప్ప సందేశాన్ని ఇస్తున్నాయి.

ఆకాశంలో తమని తాము మరచి తిరుగుతున్న అందమైన మేఘాలు పర్వత శిఖరాలను కౌగిలించుకుంటున్నాయి.. కొండకోనలలో నిండుగా పూలు పూచిన తీగలు చెట్లను అల్లుకుంటున్నాయి. ఇవి మానవులంతా ఐకమత్యంతో ఉండాలని గొప్ప ఉపదేశాన్ని ఇస్తున్నాయి.

మన్మథుడి వాహనమైన రామచిలుకలు తమ ఆకుపచ్చని రెక్కలు విప్పి ఎగురుతూ ఆకాశమనే స్త్రీ కన్నులలో కాంతి నింపుతున్నాయి. అన్యోన్యమైన లకుముకి పిట్టల జంట అనురాగంతో గుసగుసలాడుతూ కొమ్మలపై నివసిస్తున్నాయి. ఇవి పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలని ప్రజలకు సందేశాన్ని ఇస్తున్నాయి.

మబ్బుపట్టిన వేళ ఆనందంతో నెమళ్ళు పురివిప్పి నాట్యమాడుతున్నాయి. కొండలపై నుండి దూకుతూ, మలుపులు తిరుగుతూ, వయ్యారంగా సాగే సెలయేటి కన్యలకు చిరుగాలులు ఆటపాటలు నేర్పుతున్నాయి. ఇవి ఈ మనుషులంతా స్వేచ్ఛ, సమత, మమతలతో సాగిపోవాలని సందేశాన్నిస్తున్నాయి..

ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి చీమలు కలిసికట్టుగా తిండిగింజలను సేకరిస్తున్నాయి. తేనెటీగలు ప్రతి పువ్వు నుండి తేనెను సేకరించి కూడపెట్టి ఇతరులకు పంచుతాయి. ఇవి

క్రమశిక్షణ, కలిసికట్టుగా ఉండాలని, మానవాళికి చెబుతున్నాయి. కొండల మధ్య లోయలలో పుట్టి వ్యాపిస్తున్న ఎర్రని కాంతి కొమ్మలలో, రెమ్మలలో అందాలు చిందిస్తూ అరవిరిసిన పువ్వుల సువాసన ఒక కవితలా సాగిపోతూ మానవుల జీవన గమనానికి చక్కటి దారులను చూపిస్తున్నాయి.

ప్రజలందరికీ ప్రేమానురాగాలను పంచడానికే మతాలన్నీ పుట్టాయి. కానీ కొందరు కుటిల బుద్ధితో మత గ్రంధాలు చెప్పే విషయాలకు వక్రభాష్యాలు చెప్పి, ఎన్నో ఎత్తులు, జిత్తులు వేసి, మతాల మధ్య చిచ్చుపెట్టి ఎందరి చావులకో కారణమైనారు. ఇలాంటివి ఇక్కడ ఇక మీదట సాగవు. (జరగవు)

ఆకాశంలో నీలిమేఘాలకింద అందంగా ఎగిరే పక్షులు, రాత్రనక, పగలనక కష్టపడే కార్మికులు, కర్షకులు కలిసి ఈ ప్రపంచంలో సమానత్వం సాధించాలని, శాంతిసౌఖ్యాలను నెలకొల్పాలని కోరుతున్నారు.

**<u>16. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి</u>.**
2X3=6M

**i) సకల రాజ్యభోగాలను త్యజించి అసలు యుద్ధాన్నే గెలిచాడు బుద్ధుడు.**

**పరిచయం**: ఈ వాక్యం నేతల ప్రతాప్ కుమార్ గారిచే రాయబడిన యుద్ధ విజేత అనే పాఠ్య భాగంలోనిది.

**సందర్భం**: సిద్ధార్థుడు శాంతి యొక్క గొప్పతనాన్ని తెలియ జేయు సందర్భం లోనిది

**భావం**: సిద్ధార్థుడు భార్యబిడ్డలను, రాజ్యాన్ని త్యాగం చేసి ప్రజల హృదయాలను గెలిచి నిజమైన విజేతగా నిలిచాడు. అసలైన విజయం ఇది అని నిరూపించాడు

**ii) గురు జనములకు బ్రీతి జేసేద ననఘా!**

**పరిచయము** : ఈ వాక్యము ఎఱ్ఱాప్రెగడ రచించిన భారతంలోని అరణ్యపర్వం 5వ ఆశ్వాసం నుండి గ్రహింపబడిన "ప్రత్యక్షదైవాలు" అను పాఠంలోనిది.

**సందర్భం**: తల్లిదండ్రులకు సేవ ఏ విధంగా చేయాలో ధర్మ వ్యాధుడు కౌశి కునికి చెప్పినప్పుడు, కౌశికుడు ధర్మ వ్యాదునితో పలికిన సందర్భం లోనిది.

**భావం :**ఓ పుణ్యాత్ముడా ! నీవు చెప్పిన మాటలు సరైనవి. శ్రేష్ఠమైనవి. మేలు కలిగించేవి. వాటిని శ్రద్ధగా విన్నాను. తప్పక ఆచరిస్తాను. తల్లిదండ్రులను సేవించి తరిస్తాను అని కౌశికుడు పలికెనని భావం.

**iii) సర్వులకు అనురాగ సార మందింపగా.**
**పరిచయం**: ఈ వాక్యం యమ్మనూరు చిన వెంకట రెడ్డి గారిచే రాయబడిన ప్రకృతి సందేశం అనే పాఠం లోనిది
**సందర్భం:** మతము యొక్క గొప్పతనాన్ని కవి తెలియ జేయు సందర్భం లోనిది.
**భావం :** మతాలనేవి ప్రజలందరికీ ప్రేమానురాగాలను పంచడానికే పుట్టాయి. కానీ కొందరు ఇతర మతాలను నిందిస్తుంటారు. తమ మత గ్రంథాలు చెప్పే విషయాలకు కూడా వక్రభాష్యం చెప్పి ప్రజలను రెచ్చగొడుతుంటారు అని భావం.
**iv) శ్రమములోన బుట్టు సర్వంబు తానేను.**

**పరిచయం:** ఈ వాక్యం వేమన గారిచే రాయబడిన శతక మాధుర్యం అనే పాఠం లోనిది.

**సందర్భం**; వేమన శ్రమ గొప్పతనాన్ని తెలియజేయు సందర్భం లోనిది.

**భావం :** భూమి బలం అంతా భూమిలోనే పుడుతుంది. జ్ఞానమంతా శరీరంలోనే పుడుతుంది. కష్టపడడంతోనే ఏదైనా పుడుతుంది. దేని శక్తి దానిలోనే ఉంటుందని కవి భావన.

<u>**17. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. 2X4=8M**</u>
i) సీతా రాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి?
**<u>జ మిథిలానగర ప్రవేశం</u>** : విశ్వామిత్ర రామలక్ష్మణులు అహల్యాశాపవిముక్తి తరువాత మిథిలానగరానికి చేరుకున్నారు. మిథిలానగర ప్రభువు జనకమహారాజు వారిని సాదరంగా ఆహ్వానించాడు.
**<u>శివధనుర్భంగం</u>** : జనకుడు మరునాడుదయం విశ్వామిత్ర రామలక్ష్మణులను ఆహ్వానించాడు. విశ్వామిత్రుడు జనకునితో 'వీరు దశరథుని పుత్రులు. నీ ధనుస్సును చూద్దామని వచ్చారు. చూపించు శుభం కలుగుతుంది' అని అన్నాడు. జనకుడు శివధనుస్సు చరిత్రను వివరించాడు. యాగం కోసం పొలం దున్నుతుండగా నాగలిచాలులో తన కూతురు సీత దొరికిందని చెప్పాడు. శివధనుస్సును ఎక్కుపెట్టినవాడికే సీతనిచ్చి పెళ్ళిచేస్తానని చెప్పాడు. ఎందరో రాజులు శివధనుస్సు ఎక్కుపెట్టడానికి ప్రయత్నంచేశారు కాని కనీసం కదపలేకపోయారని చెప్పాడు. ఐదువేల మంది శివధనుస్సు ఉన్న పెట్టెను

తెచ్చారు. రాముడు ఎక్కుపెట్టగానే శివధనుస్సు వంగింది. రాముడు అల్లెతాడును చెవివరకు లాగేసరికి ధనుస్సు పెద్దశబ్దం చేస్తూ విరిగిపోయింది.
**కళ్యాణం** : జనకుడు అన్నమాటప్రకారం సీతారాముల వివాహం జరపడానికి సిద్ధమయ్యాడు. దశరథుడు జనకుని వర్తమానంతో సకుటుంబంగా వచ్చాడు. సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.

ii) **లంకా దహనం గురించి వర్ణించండి**?

**జ** సీతాదేవిని దర్శించడంతో హనుమకు ఒక ముఖ్యకార్యం పూర్తి అయ్యింది. రావణుడి శక్తిసామర్థ్యాలు హనుమ తెలుసుకుందామనుకున్నాడు. అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. అశోక వనం ధ్వంసం గురించి రాక్షస స్త్రీలు, రావణునకు చెప్పారు. రావణుడు ఎనభై వేల మంది రాక్షసులను పంపారు. హనుమ వాళ్ళను చంపాడు. రావణుడు పంపిన జంబుమాలిని, ఏడుగురు మంత్రి పుత్రులను, ఐదుగురు సేనాపతులను, అక్షకుమారుణ్ణి హనుము చంపాడు. చివరకు రావణుడు తన కుమారుడైన ఇంద్రజిత్తును పంపాడు. ఇంద్రజిత్తు ఖహ్మాస్త్రంతో హనుమను బంధించాడు.

రాక్షసులు హనుమను రావణుని ముందు ప్రవేశపెట్టారు హనుమ తాను రామదూతనని చెప్పి, రాముని పరాక్రమాన్ని చాటాడు. దూతను చంపడం తగదని రావణుని తమ్ముడు విభీషణుడు చెప్పడంతో, రావణుడు హనుమంతుని తోకకు నిప్పంటించి లంకలో తిప్పమన్నాడు. రాక్షసులు హనుమంతుని తోకకు బట్టలు చుట్టి. నూనెతో తడిపి, నిప్పు ముట్టించి లంకానగరంలో ఊరేగించారు. హనుమ ఆకాశంలోకి వేగం, విభీషణులను భవనం తప్పించి, మిగిలిన లంకంతా తగులబెట్టాడు. సీత క్షేమంగా ఉందని చారణుల ద్వారా తెలుకొని సంతోషించాడు. హనుమ సీత వద్దకు వెళ్ళి ఆమెను సమస్కరించి తిరుగు ప్రయాణం అయ్యాడు.

హనుమ 'అరిష్టం' అనే పర్వతాన్నుండి ఆకాశంలోకి ఎగిరాడు. మహేంద్రగిరికి చేరుతూ మహావారం చేశాడు. జాంబవంతుడు ఆ ధ్వనిని విని హనుమ విజయం సాధించి వస్తున్నారని వానరులకు చెప్పాడు. హనుమ మహేంద్రగిరి చేరాడు. పెద్దలకు సమస్కరించాడు. 'చూశాను సీతమ్మను అని చెప్పాడు.

iii) **రామ రావణ యుద్ధాన్ని గురించి వివరించండి**?

**జ** **రాముడి విలువిద్యా పాండిత్యం** : రావణుడు లక్ష్మణుడి మీద ప్రయోగించిన శక్తి అనే ఆయుధం వల్ల లక్ష్మణుడు నేల మీద పడిపోయాడు. ఇక ఉపేక్షించి లాభంలేదనుకున్నాడు శ్రీరాముడు. ఈ లోకంలో ఇక రావణుడో, రాముడో మాత్రమే మిగిలి ఉంటారు అన్నాడు రాముడు. శ్రీరాముడి విలువిద్యా పాండిత్యానికి ఎదురు నిలువలేక రావణుడు భయంతో పరుగులు తీశాడు.
**దివ్యరథంపై రాముడు** : అంతవరకు రావణుడు రథం మీద ఉండి యుద్ధం చేస్తూ ఉంటే, రాముడు నేలపై ఉండి యుద్ధం చేస్తున్నాడు. అప్పుడు ఇంద్రుడు పంపగా, మాతలి దివ్యరథంలో శ్రీరాముని వద్దకు వచ్చాడు. ఆ రథమెక్కి శ్రీరాముడు యుద్ధభూమికి

వెళ్ళాడు. రామరావణుల మధ్య ఎవరికి ఎవరూ తీసిపోని విధంగా యుద్ధం జరిగింది. రానురాను రాముడిదే పై చేయి అయింది. ఇది గమనించి రావణుడి సారథి రథాన్ని పక్కకు మళ్ళించాడు. అది అవమానంగా భావించిన రావణుడు సారథిపై నిప్పులు చెరిగాడు. రథం మళ్ళీ రాముడి ముందు నిలిచింది.

**<u>బ్రహ్మాస్త్ర ప్రయోగం</u>** : శ్రీరాముడి బాణాల తాకిడికి రావణుడి తలలు నేలరాలుతున్నాయి. కానీ చిత్రంగా మళ్ళీ
మొలుస్తున్నాయి. అలా ఆకాశానికి ఆకాశం, సముద్రునికి సముద్రమే సమానమైనట్లు రామరావణ యుద్ధానికి రామరావణ యుద్ధమే సమానమన్నట్లు యుద్ధం జరిగింది.

బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణుని చంపవలసిందిగా మాతలి సూచించాడు. శ్రీరాముడు బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణుణ్ణి అంతమొందించాడు.

iv) **దండకారణ్యంలో రామునికి తారసపడిన మహర్షుల గురించి రాయండి**?

**<u>జ</u> దండకారణ్యం పవిత్రప్రదేశం**. అక్కడ ఎన్నో మునుల ఆశ్రమాలున్నాయి. సీతారామలక్ష్మణులు దారిలో శరభంగ మహర్షి దర్శనం చేసుకున్నారు. శరభంగుడు మహాతపస్వి. తన తపః ఫలాన్నంతా శ్రీరామునికి ధారపోశాడు. ఆ తర్వాత సుతీక్ష మహర్షి ఆశ్రమం చేరుకున్నారు. సుతీక్ష మహర్షి తన తపశ్శక్తినంతా శ్రీరామునకు ధారాదత్తం చేశాడు.ఆ తర్వాత అగస్త్య మహర్షి ఆశ్రమానికి వెళ్ళారు. అగస్త్య మహర్షి శ్రీరామునికి దివ్యధనుస్సు, అక్షయతూణీరాలు, అమోఘమైన ఖడ్గం బహూకరించాడు. ఇలా భవిష్యత్తులో శ్రీరాముడు చేయవలసిన రాక్షస సంహారానికి అనేకమంది మహర్షులు తమవంతు సహకారంగా తమ తపశ్శక్తులను ధారపోశారు.

అగస్త్య మహర్షిని రాముడు తాము నివసించడానికి తగిన ప్రదేశాన్ని సూచించమని కోరాడు. ఆ మహర్షి గోదావరి తీరంలో ఉన్న పంచవటిలో నివసించమన్నాడు.ఇట్లా సీతారామలక్ష్మణుల దండకారణ్యవాసం జరిగింది.

** **దేశ భాష లందు తెలుగు లెస్స** **